

# అవ్యయ

## సౌభాగ్య కుమార మిశ్ర

ఒరియా కవితలు

తెలుగు అనుసృజన

వేలూరి వేంకటేశ్వర రావు

వెనిగళ్ల బాలకృష్ణ రావు

# ఇదీ వరుస


1. అద్దం ... 17
2. అన్వేషణ ... 19
3. అపరాహ్ణము ... 23
4. అప్రియ ... 25
5. అవ్యయ ... 27
6. ఆత్మలిపి ... 31
7. ఆహ్వానం ... 33
8. ఇవాళ గనక... ... 35
9. ఇవాల్టి శూన్యతలాగా... ... 37
10. ఏదైనా మృత్యువు ... 39
11. కళ్లు ... 43
12. కాపాలికుడు ... 47
13. కావ్యం ... 49
14. కృష్ణచూడా ... 53
15. కొండ ... 55
16. గాలి ... 59
17. చరిత్ర ... 61
18. చేతులు ... 63
19. చేప ప్రార్థన ... 65
20. ప్రథమ సంధ్యా సమయ స్వరం ... 67
21. ద్వితీయ సంధ్యా సమయ స్వరం ... 71
22. తృతీయ సంధ్యా సమయ స్వరం ... 73
23. నటి ... 77
24. నది ... 79
25. నిచ్చెన ... 71
26. నీ ఖాళీ ఇల్లు ... 83
27. నీ పేరు ... 85
28. నీలి కలువ ... 87
29. పీత ... 89
30. ప్రవాసంలో రాజు ... 91
31. ప్రార్థన ... 95
32. బాలిజాత్ర ... 97
33. మంత్రం ... 99
34. మధ్యాహ్నము ... 101
35. మారీచుడు ... 105
36. మూడు నెలల తరువాత ... 107
37. మేఘం ... 109
38. మొదటి రాత్రి రంగు ... 113
39. రెండవ రాత్రి రంగు ... 115
40. యాత్ర ... 117
41. రోడ్డు ... 119
42. ల్యాండ్‌స్కేప్ ... 121
43. వరండా ... 123
44. వర్షం ... 125
45. వర్షానంతరం ... 127
46. వాళ్లు ... 131
47. విద్రోహి ... 133
48. విరహం ... 137
49. వీడుకోలు-1 ... 139
50. వీడుకోలు-2 ... 141
51. వేదాంతి వాక్కు ... 143
52. శబరి ... 145
53. సంధ్యాగీతం ... 147
54. సానెట్ ... 149
55. సముద్రమూ, నేను ... 151
56. సామాన్య కథ ... 153
57. సూర్యుడు ... 157
58. స్మృతీ! నీవు ... 159
59. హితోపదేశం ... 161
60. హ్యామ్లెట్ ... 163

## అన్వేషణ

నీ ప్రక్కనే
నా అసభ్య పామర పౌరుషంలా
ఈ రోజు గాలి వీస్తోంది చపలంగా

హఠాత్తుగా బాణంలా పెళపెళ చప్పుడు చేస్తూ
మెట్లు దిగి వచ్చింది నక్షత్రం ఒకటి.
నేర్పుతో ఉజ్వల తార ఒకటి
అపరిచిత ఆకారం ఎవరిదో.
ఏది ఆకాశం ఏది సముద్రం
నీలం ఆకుపచ్చల సంసర్గం.

నేను ఉలిక్కిపడ్డాను...

# అవ్వయ

నిన్న ఏ సమయంలో నువ్వు నాతో తిరగడానికి బయలుదేరావో
ఏడణాలిచ్చి రిక్షా ఎక్కి అకస్మాత్తుగా సముద్రపు వడ్డుకు,
నీకు తెలిసిందా నేను హఠాత్తుగా చనిపోతానని
నేను ఇక ఇక్కడ ఉండనని, నాతో పాటు నువ్వు రొట్టె తినటానికి.

మనం ఇద్దరం మౌనంగా కూచున్నాం
ఏతా వాతా కబుర్లు చెప్పుకుంటున్నాము
ప్రక్కనే అలలు నిర్విరామంగా గంటలు కొడుతున్నాయి
వెలిసిపోతున్న వెన్నెలలో నేను చూశాను
నా రక్తమాంసాలు పాము కుబుసంలా జారి
ఇసుకలోనో, సముద్రం నీళ్లలోనో పడటం.

నువ్వు  తరువాత వంటరిగా వెళ్ళిపోయావు
తలుపు తాళం తీశావు స్విచ్ వేసి చూశావు
కుర్చీలో కూచొని వున్నది నా ప్రేతాత్మ
నిన్ను ప్రక్కకు పిలిచి చెప్పింది, “మూసెయ్యి ఆ తలుపు నాది,
చూడు నా ఎముకల బాధ;  చూడు నా మండే పుర్రె,” అని.

# ఆత్మలిపి

ఇవాళ ఉదయం  వాతావరణం మహా రొమాంటిక్‌గా ఉంది,
ఆకాశం నిండా మేఘాలు నాలుగు పక్కలా తడితడిగా అలుముకున్నాయి,
నా మసకబడ్డ మనసు ఎండ తీవ్రత నుంచి క్యాజువల్ లీవ్ తీసుకొని
వేడి కంబళీ కింద ఆవలింతలు కొడుతోంది, అడ్డులేకుండా!

సరిగ్గా ఇప్పుడే హఠాత్తుగా వచ్చింది స్నేహితురాలు 'నమితా'
ఎలక్ట్రీ దీపం కాంతిలా. నా వంటి స్విచ్ ఆన్ చేసింది.
నేనన్నాను, "ఇదిగో చూడు, పోయిన రాత్రి చంద్రుడు చేసిన గాయంతో
నా మనస్సు దెబ్బతిని సొమ్మసిల్లిపోయింది. కళతప్పిన నక్షత్రంలా."

తను నవ్వింది. తన నవ్వు అంతా పూర్తికాక ముందే,
నేను చెప్పాను, "చూడు. నా వంట్లో బాగాలేదు. నువ్వు మరిచిపో. నువ్వు
నా నుంచి తీసుకొపోతావు, నా వెరపు, నా అరమరా, నా ఆకాంక్ష, అన్నీ
సృష్టిలో వింత ఏదీ నన్ను ఇసుమంత కూడా రేకెత్తించదు."

తరువాత తను వెళ్ళిపోయింది. తప్పుకుపోయింది, జనసమూహంలోకో,
మేఘంలోకో.

నేను ఖచ్చితంగా మంచి బాలుణ్ణి. ఎల్లప్పుడూ శర్బత్ త్రాగి
నా ఆత్మని చల్లగా ఉంచగలను. ఎందుకు అనవసరంగా హైరాణ పడతారు?
తనతో కూచొని  హాయిగా చాయ్ చప్పరిస్తూ చాయ్ కంపెనీని పొగుడుతూ
పాట పాడచ్చుగా?

## ఇవాళ గనక...

ఇవాళ గనక నగరంలో టెలిగ్రాఫ్ తీగలన్నీ తెగిపోతే,
ప్రియురాలి ముఖం నీరసంగా కనపడుతుంది, మాటలు అన్నీ
గాలిలో ఎగిరిపోవు, అయితే, ఇది ఏ విధమైన దుఃఖానికీ
గురుతు కాదని నేను అంటాను.

టెలిగ్రాఫ్ తీగెల నాలుగువేపులా దుఃఖం,
ఎప్పుడయితే సీతాకోకచిలుకల గుంపు
దూరంగా రైల్వేలైన్ ప్రక్కనున్న
సూర్యకాంతపు చెట్టుపై గుమిగూడుతాయో!

దూరంగా వీధిమొగలో పాడుపడ్డ డాబా ఇంట్లో
మాటలన్నీ వినపడవు, ఏకాంతంగా నిద్రపోతుంటాయి
టేబుల్ క్లాత్ మీద రెండు కన్నీటిచుక్కలు.
ఏ సాయంత్రం దుఃఖం ఎవరికెరిక?
టెలిగ్రాఫ్ తీగలే కావచ్చు; ఏదైనా కానీ
ఎవరు చేపట్టుకొని తీసుకొరాగలరు?
ఎముకల శుభ్రత, చంద్రుడి నుంచి ఒక్క చల్లని చినుకు, ఒక్క రక్తపుచుక్క,
కావ్యంకానీ, ప్రేమకానీ, అన్నీ మిడిసిపాటు మాటలు.

# ఏదైనా మృత్యువు

కబురు చెప్పటానికి కుని వెళ్ళింది పోలీస్ స్టేషన్‌కి,
జితు పదిపైసలు ఖర్చుపెట్టి తన బరువు తెలుసుకున్నాడు
నేను రెస్టారెంట్‌లో కాఫీ ఆర్డర్ చేశాను.

టికెట్ కౌంటర్‌లో వత్తిడి భయం లేదు
వార్తాపత్రిక వాడు అడివిపిచ్చుకలా అరుస్తున్నాడు,
ఎదురుచూడు, భయపడకు.

ఆకులు రాలిపోయిన తరువాత నిశ్శబ్దం ఏమి నేర్పుతుంది
క్రొత్త నవ్వులో ప్లాట్‌ఫామ్ భంగపడింది
నిశ్చలమైన కళ్ళలోకి దూసుకొని రైళ్ళు వెళ్ళిపోతాయి.

రజస్వల అయిన యువతులు ముక్కు మీద రుమాళ్ళు వేసుకున్నారు
నువ్వూ వేరైపోయావు, ప్లాట్‌ఫామ్మీద పడ్డ కమలాఫలం తోలులా
చిరిగిన గుడ్డ కట్టిన కాలు, వికృతంగా చేయి జాపుతూ విధవ,
వెలుతురి త్రాటిలో బంధించబడి స్థిరమైన కళ్ళు, రెప్పలార్పవు.

# కాపాలికుడు

బొగ్గుల బస్తా నెత్తి కెత్తుకొని బజారులో ఠీవిగా
నడిచిపోతున్నాడు కాపాలికుడు. పిల్లలు చప్పట్లు
కొడుతున్నారు, అమ్మలక్కలు తలుపుసందుల్లో
తలలు బయటకిపెట్టి రహస్యంగా చూస్తున్నారు.

మెడలో ఎముకల దండలు వ్రేలాడుతున్నాయి;
కాపాలికుడు కప్పుకున్న కాషాయ గావంచా
క్రింద వాడి బలమైన ఛాతీ స్పష్టంగా కనిపిస్తున్నది.

క్రొత్తగా పెళ్ళయిన స్త్రీలు తెల్లవారుఝామునే లేచి,
గ్రామదేవతల పీఠం మందారపూలతో అలంకరించి
భూభోగానికి కానుకలిచ్చారు; పిల్లాజెల్లకి,
పెనిమిటికీ, ప్రక్కింటివాళ్ళకీ, శుభం కోరుతూ!

రెండు కోసుల దూరానున్న శ్మశానవాటికకి
వెళ్ళిపోయాడు కాపాలికుడు. సూర్యునికి శవదహనం చేసి,
బూడిదలో స్నానం చేశాడు కాపాలికుడు. చెరువు ధ్వంసం అయ్యింది.
చెరువులో తామరపూలన్నింటినీ గొల్లపిల్లలు విధ్వంసం చేశారు.
ముసలి కాపాలికుడు ఖాతరు చెయ్యలేదు.

# కృష్ణచూడా[1]

నిజంగా ఎంత గర్వం? కృష్ణచూడాకి, అమ్మో! ఎంత ఉబ్బిపోతున్నదో!
కాస్త ఎర్రగా బుర్రగా రంగున్నదని ఎవ్వరినీ లెక్కచెయ్యటల్లేదు, తను
గాలిలో విలాసంగా అటూ ఇటూ ఊగుతూ  పందెం కాస్తున్నట్టు
చేతులూపి పిలుస్తుంది; ఎవరికి తెలుసు, సిగ్గన్నా లేకుండా.

ఈ దారిలో వెళ్ళేటప్పుడు తనకి ఎంతో హాయిగా ఉంటుంది
కొంచెం నిలకడ ఉంటే ఈ మాత్రం గర్వం మంచిదే అనిపిస్తుంది,
కొంచెం పక్కకు వెడితే తన శరీరానికి తాకుతుంది కొద్దిగా,
కాలం హఠాత్తుగా వచ్చి ప్రశ్న వేస్తుంది; సమాధానం కోరుతుంది–

'ఈ రంగు కలకాలం ఉంటుందా ఏమిటి?'
రేపటికి కారిపోగలదు
తిరిగి వచ్చే ఏడు కృష్ణచూడా ఇలాగని నవ్వుతుంది.
ఒకవేళ నీ యవ్వనంగాని  ఒకసారి జారిపోతే, ఆహా!
అది మళ్ళీ తిరిగి వస్తుందా? నీ లిప్‌స్టిక్ ఏం చెయ్యగలదు?

స్త్రీ సమగ్ర అస్థిత్వాన్ని మరిచి నెరజాణడిలా ఇవాళ
ఎందుకు పదేపదే నిన్ను, నీ యవ్వనాన్నీ  కోరుకుంటాను,
నువ్వంటే నాకు ఇష్టం కాబట్టి  నువ్వా ఒకేఒక కృష్ణచూడాలాంటి స్త్రీ అవు,
నీ చేతిలో అమ్ముడుపోతాను, ఇదే దేహం, ఇదే మనస్సు, ఇదే ప్రాణం!

---

కృష్ణ చూడా:ఎరుపు రంగు రేకులున్న ఒక అందమైన పువ్వు. 'Peacock Flower' అని, రత్నగంధి అని కూడా అంటారు.

# కొండ

నేను మహమ్మద్‌లాగా కొండ దగ్గిరకి పోలేదు
నేను కొండని రమ్మని పిలవనూలేదు. నా గది తలుపు
తెరిచి వుందని తానే దూసుకొని వచ్చింది; సాయంత్రం
ఆకాశం మీదుగ దిగివచ్చి, నందివర్ధనం చెట్టు పక్కనుంచి
మా ఇంటి గుమ్మం కేసి తిరిగింది.
నమ్మశక్యంకాని ఈదృశ్యం చూసి నేను అవాక్కయ్యాను,
కొండకి కుర్చీ వేశాను, టీ కెటిల్ పొయ్యి మీద పెట్టాను.

జాగ్రఫీ పాఠం నేర్చుకోవటం గ్యారంటీగా చాలా కష్టం.
అట్లాసులో ఎర్రచుక్క, నీలం గీత, నల్ల గుర్తూ,
ఏవి ఎక్కడున్నాయా అని వెతికి వెతికి కళ్ళు వాచిపోయేవి,
క్లాసులో వెనక బెంచీలో కూచొని కునుకు తీస్తూ కలవరపడేవాణ్ణి.

ఎక్కడిదీ కొండ?

# గాలి

నేను ఎగతాళి చేసి ఎగరవేస్తాను
తన పాడుపడిన దేహానికి, పిరికిపంద పవనానికి
ఎవరూ నా మరణించిన మధ్యాహ్నాన్ని తిరిగి బ్రతికించలేరు.

మన బండి రివ్వున పోతున్నది గంటకి వెయ్యిమైళ్ళ వేగంతో,
బండికి బ్రేకులు లేవు, ఎదురుగా దున్నపోతుల గుంపు
చెట్టు మొదట్లో కూచొని నేను రోదించాను
శ్రీరాముడు జటాయువు కోసం దుఃఖించాడు.

చూస్తుండగా ఒక మధ్యాన్నం నా కన్నీటిలో ఆరిపోయింది,
నేను ఖాళీగా ఏకాంతంగా అడవిమధ్యలో
రాతిమేని సూదిబెజ్జంలో తీగ జొనిపిస్తుంటాను
గాలి పిచ్చిదానిలా వంకటింకరగా పోతున్నది.

మళ్ళీ నా దోమతెర పొట్టని పొంగిస్తుంది
వేడితో నిద్రపట్టదు
మళ్ళీ తను ఎవరిదో పుప్పొడి నా దేహమంతా పూస్తుంది
తను ఊగి ఊపుతుంది కాళ్ళు చేతుల క్రింద ఊగిపోతుంది.

గాలిలో గాలి నా పగటి నిద్ర నుంచి నన్ను లేపుతుంది
నా మధ్యాహ్నం ఖాళీచేతులు జోడిస్తుంది
ఎక్కడనించైనా ఎగిరివస్తాయేమో రెండు హంసలు
అలా నా దేహరథం లోపలికి.

## చేతులు

ఎంతో మెత్తని నీ చేతులు
నేనెంత ప్రయత్నించినా విడవలేకున్నాను,
హద్దులేని దూరపు స్పర్శ మధురాతి మధురం.

రాయిలాంటి రక్కసిబొగ్గు మంటలుగా మారుతుంది,
నేను ఒప్పుకోక తప్పదు; పురుషుడి మూర్ఖత్వం సదా ఓటమికే!

ఆనాడు శ్రీరాముడికి చేయిజాపిన అవివేకి కాకిచందం
నీకై చేయి జాపి కోరిన నాకు తెలుసు ఓటమి తథ్యం.
అయినా, దూరంగా ఉన్నా చంద్రుణ్ణి కోరటల్లేదూ?
నీ చేయి శరత్కాలపు నది, స్వచ్ఛం,
అందుకనే కోరి కలిపాను నా దాహప్రవాహంలో.

నిప్పు, ఉరవడి- రెండూ వేరు వేరు మాటలు,
సమయం కలిసి వస్తే, ఒకటే అవుతాయి ఆ మాటలు!

ఆదిమ అరణ్యపు నిశ్శబ్దనిశిలో నీ చేతులు గట్టిగా ముడుచుకొని పట్టుకో
పైన పడుతుంది నా కన్నీరు, అప్పుడే మన కలయిక సాధ్యం
ముడిచిన నీ చిన్న చేతులు తమంతతామే విడిపోతే
అప్పుడు వినిపిస్తుంది మరొక విచిత్రమైన పాట.

# ప్రథమ సంధ్యా సమయ స్వరం

ఈ సంధ్య విశాల ఆకాశంలో మెరిసిపోతుంది
పటాటోపంగా రకరకాల రంగుల కాంతులతో,
రక్తపు ఉప్పువాసన, వాడిపోయిన తామరపూవుపై
సిగ్గుమాలిన తేనెటీగ ఝుంకారం; నేనెరిగిన
ఈ సంధ్య ఇవాళ రోత రుచుల నుంచి విమోచన కోరుతుంది.

ఆహా! కఠినకాంస్యభూమిపై తల బాదుకొని సముద్రం రోదిస్తుంది
ఏమిటి? కాంస్యభూమి చనిపోయిందా? లేక చచ్చినట్టు నటిస్తున్నదా?
నువ్వు, నేను, రమానాథ్, మనందరం
పెద్ద గుమాస్తా ఆఫీస్‌లో శూలనెప్పి అని నటించినట్లు!

కాఠిన్యకాంస్యభూమిని చూసి గాలి, నక్షత్రాలు,
సరివిచెట్టు, హోటల్, బ్రతుకు కదలికలు,
సర్వావయాలూ నిజంగానే రవంత నిర్జీవమైనాయి,
రాయిగా మారిన అహల్య ఏ రాముడికోసమో ఎదురుచూస్తున్నది.

# నటి

కాదు,
తను కపటి కానేకాదు. ఎవరో ఇంద్రధనుస్సు
అల్లిఇచ్చి ఎటో మాయమైపోయారు.
ఆకాశంలో తారల తపన ఎగిసి మెరిసే సిగలు, మండే రంగు. ఆహా!
తను ఏం తెలుసుకున్నది? ఆ మండే వెలుగులో
నా ముఖం ఎలా వెలుగుతున్నదో, అని.

భరించలేని వేడి, ఆ వేడి మొత్తం హరించి
ఆ మండే నిప్పులో కాలి ఆత్మ దహించుకొనిపోయి
రాక్షస హాసంతో రాసాను నీ ప్రశస్తి.
నా పిలుపులో సన్నగిలిన నీ స్మృతి,
సిగ్గుతో ముఖం మాడ్చుకొని
కూర్చున్నది అదృశ్యంగా ఆకాశంలో!

యోగ్యమయిన నా ఋతుకాలం నిష్ఫలమయిన తరుణం
శుష్క స్తనాలు, ఆ దినాలు మృతిఝంకారానికి ప్రతిధ్వని!
రెండవఝాముపేళ, ఓ! పరదేశీ, ఒక వంటరిపక్షి కేక,
ఒక రాలి పడిన ఆకు, ఒక దుఃఖితప్రాణి. తెలివైన అభినయం.

పొగడపూల వాసన మత్తులో మునిగి గుసగుసలాడుతూ
రెండు చేతులు నా చూపులని కౌగలిస్తూ
ఎక్కడో ఇంద్రధనుస్సు,
ఇక్కడ నా ముందు రహస్యవేదన!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Avyaya**

* * *